విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 12 ఏప్రిల్ 2024 8 పేజీలు

బాలినేని..నీచ రాజకీయాలు ఆపు

దామచర్ల ఫైర్

- ఆడవాళ్లను అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధికోసం ఆరాటం
- ఐదుసార్లు ఎమ్మెల్యే అనే నీవు ఐసీయూ వద్ద ఎలా ఉండాలో తెలియదా
- ఆయన కోడల్ని ఎవరూ ఏమీ అనలేదు
- మా కార్యకర్తలను కొట్టి మాపైనే కేసులు పెడతారా
- యువతకు జీతాలు, ఇచ్చి గంజాయి ఇచ్చి, మద్యం పోసి గొడవలకి ఉసిగొలుపుతుంది నీవు కాదా

విశాలాంధ్ర-ఒంగోలు : ఆడవారిని అడ్డుపెట్టుకొని నీచ రాజకీయాలు చేయటానికి సిగ్గు లేదా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పై ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని పై ఫైర్ అయ్యారు. ఒంగోలులో బుధవారం రాత్రి చోటుచేసుకున్న ఘటనపై రామ చర్ల టీడీపి కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఓడిపోతామనే భయంతో బాలినేని శ్రీనివాసరెడ్డి నీచ రాజకీయాలకు తెరతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికలలో చేసిన హై డ్రామాల గానే, ఈ ఎన్నికలలో కూడా సరికొత్త వివాదానికి తెర తీశారు అన్నారు. ప్రతిసారి ప్రజలు మోసపోరని అన్నారు. గత ఎన్నికలలో కమ్మ పాలెంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించు కోవడానికి వచ్చే ముందు రోజు రాత్రి సైలెన్సర్లు తీసివేసిన బైకులతో హడావిడి చేశారన్నారు. బైకుతో సైకిల్ని ఈడ్చారన్నారు. దీనిని చూసి ఓర్వలేని ఆ ప్రాంత ప్రజలు బాలినేని ని అడ్డుకున్నారన్నారు. దానిని కులానికి అంటగట్టి, మిగతా కులాలను తమకు దూరం చేసేందుకు ప్రయత్నించారన్నారు. అదే పద్ధతిలో మిగతా 2 లో ...

నాతో పెట్టుకో..

నా కుటుంబం జోలికొస్తే ఖబడ్దార్ : బాలినేని

- పక్కా ప్లాన్ ప్రకారమే జనార్ధన్ దాడిచేయించాడు
- జనార్ధన్‌వి నీచ రాజకీయాలు
- ఓటమి భయంతోనే అరాచకం సృష్టిస్తున్నాడు
- నేను ప్రశాంత ఎన్నికలు కోరుకుంటున్నా
- అంతిమ తీర్పు ప్రజలదే

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : 2019 ఎన్నికల సమయంలో కమ్మపాలెంలో నేడు సంతనగర్‌లో పక్కా ప్లాన్ ప్రకారమే ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వైసీపీ నేతలపై దాడులకు బరితెగించాడని మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి సంతనగర్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య గొడవలు జరిగిన విషయం విధితమే. ఈ గొడవల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులకు గాయాలు అయ్యాయి. ఇరువురు ఒకరిపై ఒకరు ఘర్షణకు దిగారు. ఈ నేపథ్యంలో బాలినేని మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో ఉన్న తన కోడలిపై కావాలని టీడీపీ నాయకులు దౌర్జన్యానికి తెగబడ్డారని ఆరోపించారు. మరోపక్క నాలుగు నెలల గర్భిణీ అయిన వలంటరీపై కూడా దాడిచేయడం సిగ్గుచేటన్నారు. ఏదైనా ఉంటే నాతో తేల్చుకో నా కుటుంబం జోలికి కాని మా నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ బాలినేని దామచర్లను హెచ్చరించారు. గత రెండు రోజుల నుంచి ఒంగోలులో వైసీపీ టీడీపీ నేతల మధ్య పరస్పర ఆరోపణలు రాజకీయ నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అటు బాలినేని ఇటు దామచర్ల ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి దామచర్లపై ఘాటుగా స్పందించారు. 2019 ఎన్నికల్లో కమ్మపాలెంలోకి నన్ను రానివ్వకుండా అడ్డుకొని నీచరాజకీయానికి పాల్పడితే ప్రజలు ఆ ఎన్నికల్లో బుద్ధి చెప్పారని అన్నారు. మరోసారి సంతనగర్‌లో తమ కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారానికి వెళితే అడ్డుకుని దాడికి తెగబడటం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి అరాచక రాజకీయాలకు పాల్పడితే బాలినేని వాసు అంటే చూపించాల్సి వస్తుందని హెచ్చరించారు. నాకు ఇన్ని సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎప్పుడు ఎవరిపై ఏ రాజకీయ పార్టీలపై మిగతా 2 లో ...

దేశ సమగ్రత సౌభ్రాతృత్వాన్ని కాపాడాల్సిన

బాధ్యత అధికారులదే

స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా

విశాలాంధ్ర - బాపట్ల : దేశ సమగ్రత సౌభ్రాతృత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా, అన్నారు. ఎన్నికల ముందస్తు ఏర్పాట్లు, భద్రత అంశాలను పరిశీలించేందుకు బాపట్ల జిల్లాకు వచ్చిన ఆయనను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పోలీస్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఎన్నికల విధి నిర్వహణలో దేశమాతకు సేవ చేస్తున్నామనే అంకిత భావం, శ్రద్ధ భక్తి ఉండాలని పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా చెప్పారు. ప్రజాస్వామ్య దేశంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందన్నారు. ధర్మం వైపు ధైర్యంతో న్యాయ బద్ధంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల ప్రణాళికను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.రంజిత్ బాషా వివరించారు. జిల్లాలో సాధారణ పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిస్థితులను ఆయన దృష్టికి తెచ్చారు. పలు కేసులలో నేర చరిత్ర ఉన్న వారిని, అల్లర్లు, గొడవలు చేయడానికి అవకాశం ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన వారిని బైండోవర్ చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా సరిహద్దులలో చెక్ మిగతా 2 లో ...

దమ్ముంటే 'రాయల్ మెరైన్'ను

టచ్ చేసి చూడు

'కోనా'కు వేగేశన బహిరంగ సవాల్

- కోనా అవినీతికి వేగేశన నీతికి మధ్య పోటీ
- ప్రజలే న్యాయ నిర్ణేతలు

విశాలాంధ్ర - బాపట్ల : నా రాయల్ మెరైన్‌ను టచ్ చేసి చూడు నేను ఏంటో చూపిస్తానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ కోన రఘుపతికి బహిరంగంగా సవాల్ విసిరారు. బాపట్ల మండలంలో గోపాపురం,మర్రిపూడి, పూండ్ల, ఈతేరు, చుందూరుపల్లి గ్రామంలో గురువారం వేగేశన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ ఫలితం ఆశించకుండా సేవ చేస్తున్నా. మూడు వేల మందికి ఉపాధి కల్పిస్తున్నా అలాంటి నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇటీవల ఎమ్మెల్యే కోన రఘుపతి డిప్రెషన్‌కు గురవుతున్నారని అభద్రత భావంతో మాట్లాడుతున్న విషయం ప్రజలు గమనిస్తున్నారన్నారు. చీరాల నియోజకవర్గంలో ఉన్న రాయల్ మెరైన్ కంపెనీని కోన మూసివేయిస్తానని చెప్పుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. తాగునీరు పంపిణీ చేస్తేనే కంపెనీ నడుస్తుందని లేకుంటే నడవదని ప్రచారం చేసుకుంటున్నాడని తెలిపారు. నా కంపెనీ ఒక్కటే కాదు ఉంది ఇంకా కంపెనీలు ఉన్నాయని వారు ఎవరైనా తాగునీరు ఇంటింటికి సరఫరా చేస్తున్నారా అని ప్రశ్నించారు. వేగేశనకు ఏమీ తెలియదని కోన మాట్లాడటం హాస్యస్పదంగా ఉందన్నారు. నాకు ఏమీ తెలియకుండానే 3 వేల మందికి ఉపాధి కల్పించే కంపెనీని నడుపుతానా అని ప్రశ్నించారు. ఏడాదికి కంపెనీ నుంచి రూ. 481కోట్లు టర్నోవర్ జరిగిందన్నారు. ఏడాదికి రూ.9 నుంచి 10 కోట్లు ఇన్‌కం టాక్స్ చెల్లిస్తున్నామన్నారు. మీ ఐదేళ్ల పాలనలో రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించారా ఒక్క సారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. నీ పాలనలో 10 నుంచి 13 కిలో మీటర్ల మేర మాత్రమే రోడ్లు వేశారన్నారు. లంచాల రూపంలో నీకు కోనకు ఎంత గిట్టింది, జగనన్న కాలనీల్లో ఎంత మేశావు, అసోషియేషన్‌ల నుంచి తీసుకుంది, ఇసుక 60 అడుగులు తవ్వి ఎంత అమ్ముకున్నది పెట్రోల్ బంక్ నీ ఒక్కటి తప్పితే ఇంకా ఎక్కడా కూడా పెట్టలేని పరిస్థితి దాపురించిందన్నారు. ప్లాన్ కోసం తహశీల్దారు దగ్గరకు వెళితే కోనాను కలిశారా.. పోలీస్ స్టేషన్‌కు వెళితే కోనాను కలిసి రండి అనే విధంగా పాలన చేశామన్నారు. పోలీస్, ఆరోగ్య, మున్సిపాలిటీ శాఖలో పని ఏదీ ఉన్నా ప్రతి పనిని చేయించే బాధ్యత నాదీ అని వేగేశన హామీ ఇచ్చారు. ఒక్కసారి నాకు మీరంతా అవకాశం ఇస్తే తప్పక ప్రజల విజయాన్ని చూపిస్తానన్నారు. జరగనున్న ఎన్నికల్లో చిటికేసి గెలవబోతున్నానని ప్రకటించారు. మెడికల్ షాపులో గుమస్తాగా పని చేశా నా ఆస్తులు ఉన్నా లేకున్నా ఎలా అయినా బతుకుతా అని చెప్పారు. గేదెలను కాసుకుని బతకగలను ఎలా అయినా బతుకుతా నీవు ఎక్కడ నుంచి వచ్చింది ఎంత సంపాదించి ఏ రాష్ట్రంలో ఎంత ఉందని ప్రజలకు అంతా తెలుసు అన్నారు. 18 ఎకరాలు దానం చేసిన మా నాన్న సాటి లేరన్నారు. ప్రజాక్షేత్రంలో తెల్చుకుందాం అని తెలిపారు. మసీదులకు, చర్చిలకు దాన ధర్మాలు మిగతా 2 లో ...

బాలినేని..నీచ రాజకీయాలు ఆపు

(మొదటిపేజీ తరువాయి)

ఈ ఎన్నికలలో కూడా వైసిపి ప్రచారంలో వాలంటీర్ల ఫోటో తీసారు అనే నెపంతో ఇంటిలో పోయి కుటుంబ సభ్యులందరికీ దాడి చేశారన్నారు. ఒంటరిగా రోడ్డుపై ఉన్న టిడిపి కార్యకర్త మోహన్ రావు పై వైసీపీ మూకలు వాసవికంగా దాడి చేసి గాయ పరిచారు అన్నారు. విషయం తెలుసుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి కార్యకర్తలతో కలిసి ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. డీఎస్పీ సూచన మేరకు తమ కార్యకర్తలను ఇంటికి పంపి గాయాల పాలైన కార్యకర్తలను రిమ్స్‌లో చేర్పించామన్నారు. అదే సమయంలో రిమ్సు్కు వందలాది మంది కార్యకర్తలతో వచ్చిన బాలినేని హాస్పిటల్లో అత్యవసర సేవలు పొందుతున్న పేషెంట్లు ఉండే ఐసీయూ వద్ద నానా హడావుడి చేసి, రచ్చ రచ్చ చేశారన్నారు. తన వాహనాన్ని కూడా ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారన్నారు. తన కారు డ్రైవర్‌పై దాడి చేశారన్నారు. తన కార్యకర్తలకు ఒక్క ఫోన్ కాల్ చేస్తే హాస్పిటల్ వద్ద పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి గమనించుకోవాలని అన్నారు. బాలినేని ఒంగోలులో ఉండగలడా అని అన్నారు. ప్రచారంలో బాలినేని కోడల్ని ఎవరూ ఏమీ అనలేదు అన్నారు. కావాలనే బాలినేని నీచ రాజకీయాలకు తెర తీశారన్నారు. తమ కార్యకర్తలని కొట్టి తమపై కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. జనసేన ఒంగోలు అధ్యక్షులు మలగా రమేష్ తో పాటుగా మొత్తం 31 మంది టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులపై ఎస్సీ అట్రాసిటీ కేసులు పెట్టారన్నారు. వైశ్యులు సుబ్బారావు గుట్టపై లైవ్ లో దాడి చేసి వీడియో వీడియో తీసి విడుదల చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. బెదిరించి రాజకీయాలను చూస్తే ఎవరూ చూస్తూ ఊరుకోరు అన్నారు. మీరు చెప్పేవన్నీ నిజాలైతే సాయి బాబా గుడిలో ప్రమాణానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రతిరోజు వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు టిడిపి కండువాలు కప్పు కోవడం ఓర్వలేకనే బాలినేని నీచే రాజకీయాలకు తెర తీశారు అన్నారు. నియోజకవర్గంలో మీరు చేసిన దోపిడీ, కబ్జాలు చూసి మీ పార్టీకి చెందిన కార్యకర్తలు మీకు దూరమయ్యారన్నారు. 150 మంది యువకులకు జీతాలు ఇస్తూ, గంజాయి ఇస్తూ, మద్యం పోస్తూ ప్రజలపై దాడులకు ఉసిగొలుపుతున్నావని అన్నారు. యువత బంగారు భవిష్యత్తు నాశనం చేస్తుంది బాలినేని అని అన్నారు. ఒంగోలు నియోజక వర్గం ప్రజలు బాలినేని ఓడించేందుకు సర్వత్ర సిద్ధమయ్యారు అన్నారు. ఇదే పద్ధతిలో ఎన్నికల ప్రచారం సాగిస్తే బాలినేని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జనసేన పార్టీ ఒంగోలు అధ్యక్షులు మలగా రమేష్, టిడిపి నాయకులు ఎద్దు శశికాంత్ భూషన్, తాతా ప్రసాద్, కొఠారి నాగేశ్వరరావు, మంత్రి శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

నాతో పెట్టుకో..

(మొదటిపేజీ తరువాయి)

దాడులు చేసిన సందర్భంగా ఉందా అని ప్రశ్నించారు. నేను ప్రజల తీర్పును కోరుకుంటున్నా. ప్రజలు మద్దతును కోరు కుంటున్నా. ప్రజలు అంతిమంగా విజయం ఇస్తారు. దామచర్ల ఇప్పుడే ఓటమికి భయపడి ఇలాంటి రాజకీయాలకు పాల్పడు తున్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు.

దమ్ముంటే 'రాయల్ మెరైన్'ను టచ్ చేసి చూడు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తాదని తక్కువగా మాట్లాడారని నా స్వంతంగా స్థాపించుకున్న వేగేశన ఫౌండేషన్ ద్వారా అందజేస్తున్నానని తెలిపారు. 10 మందికి సేవ చేయటమే నా లక్ష్యంగా మరింతగా ప్రజలకు సేవ చేయాలనే రాజకీయంలో ప్రజల ముందుకు వచ్చానన్నారు. భగవంతుడు ప్రభువు నాకు ఇస్తే నేను మీకు ఇస్తా ఇవ్వటమే నా జీవిత కర్తవ్యంగా ప్రయాణం చేస్తున్నానన్నారు. నా సేవకు ఓట్లకు సంబంధం లేదని ప్రజలే నా మంచి పనులకు మద్దత్తు ఇస్తారని తెలిపారు. ధర్మం న్యాయం తెలిసిన వ్యక్తిగా రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ధర్మానికి అధర్మానికి, నీతికి అవినీతికి మధ్య పోటీ జరగబోతుందని ప్రజలే నిర్ణయిస్తారని తెలిపారు. నాట్లు వేసుకుని అయిన బ్రతుకుతా కానీ నీతో కాంప్రమైజ్ అయ్యే పరిస్థితి లేదని కోనకు సవాల్ చేశారు. రాబోవు కాలంలో ప్రజలు నిర్ణయించబోతున్నారని మంచి పాలనను చూడబోతున్నామని వేగేశన తెలిపారు.

పారదర్శకత, నిష్పక్షపాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలి

స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా

విశాలాంధ్ర-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఒంగోలుకు విచ్చేసిన స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రాని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్, జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. స్పెషల్ పోలీస్ అబ్జర్వర్, వెంట అడిషనల్ డిజిపి శంఖబ్రత బాగ్చీ, గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఉన్నారు. ప్రకాశం జిల్లాలోని నియోజకవర్గాల పోలీస్ నోడల్ అధికారులు మరియు పోలీస్ అధికారులతో స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా యొక్క నైసర్గిక మరియు భౌగోళిక విస్తీర్ణం, సరిహద్దులు అసెంబ్లీ/పార్లమెంట్ నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ స్టేషన్ లు, ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు మరియు విధులు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా ఎస్పీ వివరించారు. స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా గైడ్ లైన్స్ కు అనుగుణంగా అప్రమత్తత, పారదర్శకత, నిష్పక్షపాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలని, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదైన ఎన్నికల్లో ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఎన్నికల్లో అక్రమాలపై కఠినంగా వ్యవహరించాలని, ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాల్సిందిగా ఆకాంక్షించారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే ఎన్నికల్లో రవాణా, భద్రతా విషయాలు, సిబ్బందికి సదుపాయాలు మరియు ఇతర విషయాలపై కూడా అధికారులకు పలు సూచనలు తెలియజేసారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పక పాటించాలి

- ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాం
- ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 10న ఒక రాజకీయ పార్టీకి చెందిన వారు ఒంగోలు సమతా నగర్-1వ లైన్ ఒక అపార్ట్మెంట్ వద్ద ప్రచారం చేస్తుండగా మరొక పార్టీకి చెందిన వారితో ఘర్షణకు దారితీసి పలువురు హాస్పిటల్ లో చేరి ఇరు వర్గాల వారు ఇచ్చిన కంప్లైంట్ మేరకు ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఇరు వర్గాలకు చెందిన పలువురు మీద పరస్పర కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కేసుల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టడానికి ప్రత్యేకంగా దిశ డిఎస్పీని నియమించడం జరిగిందని, ఈ కేసులకు సంబంధించి ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో జరిగిన సంఘటనపై రిమ్స్ డ్యూటీ డాక్టరు ఇచ్చిన కంప్లైంట్ మేరకు కేసు నమోదు చేసి దాన్ని దర్యాప్తు నిమిత్తం చీమకుర్తి సిఐకి అప్పగించటం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రశాంత వాతావరణానికి యెటువంటి భంగం కలగకుండా ప్రవర్తించాలన్నారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పక పాటించి సహకారం అందించాలని, ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి అల్లర్లు సృష్టించినా, గొడవలు ప్రేరేపించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

సంక్షోభాన్ని మిగిల్చిన జగన్ ప్రభుత్వమే

ముత్తుముల సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభాన్ని నిలిచిందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలో ఆయన గురువారం రెండవ రోజు సుడిగాలి పర్యట పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామాల్లో మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే వాలంటీర్లకు రూ.10వేలు, వృద్ధులకు రూ.4వేలు వికలాంగులకు రూ.6 వేలు ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఓటమికి భయపడి పక్క నియోజకవర్గాలకు పారిపోయే వ్యక్తిని కాదని ఆయన అన్నారు. రాష్ట్రంలో సంక్షోభాన్ని మిగిల్చింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎ మే 13 వ తేదీ జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు,ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసులరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, జడ్పిటిసి బుడతా మధుసూదన్ యాదవ్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్తాలా సుబ్బారెడ్డి టిడిపి సీనియర్ నాయకులు బాలయ్య యాదవ్ పాల్గొన్నారు.

ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు ఉగ్ర, దద్దాల

విశాలాంధ్ర-కనిగిరి : రంజాన్ పండుగ పురస్కారించుకొని గురువారం కనిగిరి పెద్ద చెరువు వద్ద ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి కనిగిరి కూటమి అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో ఉగ్ర నరసింహారెడ్డి, దద్దాల నారాయణ యాదవ్ ఒకరినొకరు కరచాలనం చేసుకొని అలింగడం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. రాజకీయ ప్రత్యర్థులు ఈద్గాలో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో దద్దాలతో పాటు కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ చిన్న మస్తాన్, షేక్ ఫిరోజ్, అహ్మద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యత అధికారులదే

(మొదటిపేజీ తరువాయి)

పోస్టులు, పోలీస్ భద్రత ఆర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నివేదించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారాలు, నమోదైన కేసులను వివరించారు. ఈ సమా వేశంలో అడిషనల్ డీజీపీ ఎస్.బ్రాటాబాగ్చి (లా అండ్ ఆర్డర్), సర్వశ్రేష్ఠత్రిపాఠి, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా అదనపు ఎస్పీ , డిఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిమూలపు సురేష్ విస్తృత పర్యటన

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం విస్తృతంగా పర్యటించారు. టంగుటూరులోని ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు రంజాన్ పండుగ సందర్భంగా ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగణం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. టంగుటూరు ముత్తరాజు పాలానికి చెందిన హనుమంతయ్య అకాల మరణం చెందడంతో వారి నివాసానికి చేరుకుని ఆయనకు నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం మండలంలోని మల్లవరపాడు, సూరారెడ్డిపాలెం గ్రామ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మాటామంతీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వెలగపూడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డపాటి రామకృష్ణ తల్లి అకాల మరణం చెందడంతో వెలగపూడి లోని వారి నివాసానికి చేరుకొని ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం జమ్ములపాలెంలో పల్లె పల్లెకు సురేష్ అన్న కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పసుపుగల్లు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గృహపకరణాలు దగ్ధం అయ్యా యి. గ్రామానికి చెందిన కీర్తి వెంకటే శ్వర్లు కుటుంబ సభ్యులు అందరూ పొలం పనులు నిమిత్తం మిరప తోటకు వెళ్లారు. గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఫ్రిజ్ కు మంటలు చెలరేగాయి. దీంతో మంటల దాటికి ఫ్రిజ్ 20 వేలు, టీవీ12 వేలు, గ్రైండర్7 వేలు, ఫ్యాన్లు4 వేలు, కూలీలు కోసం తీసుకువచ్చిన 70 వేలు నగదు, బట్టలు, వంట సామాన్లు మంటలు అలుముకొని కాలి బూడిద అయిపోయి కట్టు బట్టలతో మిగిలారు. మొత్తం కలిపి రెండు లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు కీర్తి వెంకటేశ్వర్లు వాపోయాడు.

కీర్తి వెంకటేశ్వర కుటుంబ సభ్యులకు బూచేపల్లి పరామర్శ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పసుపుగల్లు గ్రామానికి చెందిన అగ్ని ప్రమాద బాధితుడు కీర్తి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను దర్శి వై ఎస్ ఆర్ సి పి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పరామర్శించి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లోని వస్తువు లన్ని కాళీ బూడిద అయి నష్టపోయిన సమాచారాన్ని తెలుసుకున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి గురువారం రాత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని ఓదార్చి అన్ని విధాల ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. సర్పంచ్‌ల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచి పెనుగొండ బాల కోటిరెడ్డి, ఉప సర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, ఆదర్శ పాఠశాల ఛైర్మన్ బిజ్జం సుబ్బారెడ్డి, ఏరువా నాగిరెడ్డి, కైపు వెంకటేశ్వర్ల రెడ్డి, కానాల అంజిరెడ్డి, కీర్తి నాగమూర్తి పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర - బాపట్ల : పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి విద్యాభ్యాసంతోనే సాధ్యమవుతుందని నమ్మి ఆ విధంగా పనిచేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలేని బీసీ సంక్షేమ సంఘం న్యాయ సలహాదారుడు అంగలకుదురు నటరాజ్ పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు పురస్కరించుకుని పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం రోడ్‌లో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు గురువారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు మారం భాను భాస్కర్,గొల్ల సుబ్రహ్మణ్యం, చాప దుర్గయ్య, మొద్దు మోషే,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాడవాడల రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : రంజాన్ పర్వదినం పవిత్రతకు ప్రతీక, అటువంటి రంజాన్ పండుగను మండలంలోని ఉలగల్లు, పసుపుగల్లు , పులిపాడు, ముండ్ల మూరు, ఉమామహేశ్వరపురం, శంకరాపురం, నాయుడు పాలెం, మారెళ్ళ, ఈ దర, వేముల, తదితర గ్రామాల్లోని ముస్లింలు గురువారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. నెలరోజుల పాటు క్రమం తప్పకుండా ఉపవాస దీక్షలను ఆచరించడంతో పాటు ఐదు పూటలా నమాజ్, రాత్రి వేళల్లో తరావీహ నమాజ్‌ను ఆచరించిన ముస్లింలు పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మత పెద్ద మౌలానా అభి సాబ్ అబూబకర్ సిద్ధిక్, మౌ జన్ అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన లు చేశారు. ప్రార్థన

అనంతరం కబరస్థానకు చేరుకొని తమ కుటుంబ పెద్దల కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాలు చేశారు.

వైసీపీ అవినీతి పాలన అంతం చేద్దాం

బాపట్ల టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : నిరంకుశ అవినీతి పాలన అంతం కోసం ప్రజలందరూ ఏకం కావాలని,అందరం కలిసికట్టుగా పని చేసి ఇంటికి సాగనంపాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో జనసేన,బిజెపి,తెలుగుదేశం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి అభ్యున్నతి, భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలకు కోసం మూడు పార్టీలు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేయాలన్నారు.ప్రజలకు సేవ చేసేందుకు పోటీ పడాల్సిన అధికార పార్టీ నేతలు డబ్బు సంపాదన కోసం ఆదిపత్యం కోసం అక్రమ మార్గాల కోసం పోటీపడుతున్నారని మండిపడ్డారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలను అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపాయమన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే వ్యక్తులపై వ్యవస్థలపై దాడులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతుందన్నారు. అవినీతే లక్ష్యంగా ప్రభుత్వం పాలసీలను తయారుచేసి దోచుకుందన్నారు. ప్రైవేటు సైన్యంతో దాడులు చేస్తూ అన్ని వర్గాల ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నట్లు ప్రకటనలను గుప్పిస్తూ పది రూపాయలు ఇచ్చి వేల రూపాయలను పన్నుల రూపంలో కాజేస్తూ జేబులోను గుల్ల చేస్తుందన్నారు. ఇసుక ఇటుక నుంచి మద్యం వరకు అక్రమాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని సుడిగుండంలో పడేసారన్నారు. కూటమి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కలిసికట్టుగా పని చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి మంచి మెజారిటీతో గెలిపించేందుకు ఐక్యంగా సాగాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో సమస్యలు అన్నిటిని పరిష్కరించి అభివృద్ధిని పునరుద్ధరిస్తామన్నారు.

నరరూప రాక్షసుడిని అంతం చేయాలి : విజయ్ కుమార్

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన నరరూప రాక్షసుడు జగన్మోహన్ రెడ్డిని అంతం చేయాలని జనసేన ఇంచార్జ్ పెద్దపూడి విజయ్ కుమార్ అన్నారు. సమన్వయంతో కష్టపడి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయం అందించాలన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అరాచక ప్రభుత్వంపై పోరు సాగించాలన్నారు.

ఏలూరి గెలుపు కోసం శ్రమిద్దాం - బిజెపి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అత్యధిక మెజారిటీతో విజయం సాధించేందుకు మూడు పార్టీల నేతలు కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో దేశంలో ఎన్డీఏ కూటమి ఆవశ్యకత ఉందన్నారు.రాష్ట్ర అభివృద్ధికి దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు.పర్చూరును అని రంగాల్లో అభివృద్ధి చేసిన ఏలూరిని మళ్ళీ గెలిపించుకొని అభివృద్ధిని కొనసాగించాలన్నా రు.ఈ సమావేశంలో తెలుగుదేశం,జనసేన,బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రంజాన్ పండుగను పురస్కరించుకొని మండలంలో సీఎస్‌పురం, అగ్రివేముల, కోవిలంపాడు, నల్లమడుగుల, డీజీపేట, ఆరికెపల్లి గ్రామాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకొని ఈద్‌ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. రంజాన్ సందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా ఈద్గా వద్ద ఆలింగనం చేసుకున్నారు. వారితో పాటు చిన్న పిల్లలు కూడా ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాజకీయాలు పక్కనపెట్టి ఈద్గాల వద్ద ఒకరినొకరు ఆలింగనం చేసుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. వైసీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బుజ్జి, చిన్న, పాశ్చామియా, అంజాద్, అజీం, కాశింపీరా ఉన్నారు.

మాలలను మోసం చేసిన జగన్‌కు గుణపాఠం తప్పదు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గత ఎన్నికల్లో జగన్‌కు మాల సమాజికవర్గం గంపగుత్తుగా ఓట్లు వేసి గెలిపించి అందలం ఎక్కిస్తే అధికారంలోకి వచ్చి సీఎం పీఠం ఎక్కిన జగన్ మాలలను అన్నీ రంగాల్లో మోసం చేశారని ఈ సారి ఎన్నికల్లో గుణపాఠం తప్పదని అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపకులు డాక్టర్ జి.చార్వాక తెలిపారు. పట్టణంలోని ఏఎస్‌పీఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో చార్వాకా మాట్లాడుతూ రాష్ట్రంలోని మాలమహానాడు రాష్ట్ర నాయకులుతో తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో పలు విషయాలు చర్చించామన్నారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్స రాలలో జరిగిన దాడులపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి వినతి పత్రం అంద జేశామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రద్ద చేసిన పథకాలు తిరిగి అమలు చేయాలని మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలను చేర్చాలని వినతి పత్రం అందజేశామన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులు బుధవారం రాత్రి నెలవంక కనిపించడంతో గురువారం పవిత్ర రంజాన్ పర్వదిన పండగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నారు. మండలంలోని నిజాంపట్నం, దర్పేష్పాలెం, ఎక్స్-మిలటరీ కాలనీ, బావాజీపాలెం, కొపురివారి పాలెం, అడవులదీవి తదితర గ్రామాల్లోని ముస్లిం సోదరులు ఆయా ఈద్గాల వద్దకు ఉదయం 9 గంటలకే చేరుకొని ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేశారు.ముస్లిం మత పెద్దలు రంజాన్ విశిష్టతను సందేశించారు. అన్ని సేవలకు మించి మానవసేవే అత్యున్నతమైనదని చాటిచెప్పే రంజాన్ పండుగ లౌకికవాదానికి, మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని వారు తెలిపారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. మత సామ రస్యానికి ప్రతీకగా కుల,మత తారతమ్యాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు: మార్కాపురం

హెచ్.ఎం.ఓ.పి.నెం.160/2022

పిల్లి కాశయ్య - పిటీషనరు

మరియు

పిల్లి @ కుర్రి రాజముని - రెస్పాండెంటు

పిల్లి @ కుర్రి రాజముని, భర్త కాశయ్య, హిందు, గృహిణి, తండ్రి కుర్రి పోలయ్య, వై.ఎస్.ఆర్. విగ్రహం పక్కన, జంగంగుంట్ల గ్రామం, కంభం మండలం

పై నెంబరు కేసులో మీకు పిటిషనరు పలుమార్లు కోర్టు నోటీసు పంపినప్పటికి వాటిని మీరు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకముగా తిప్పపంపడముచే కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డరు చేసి ఉన్నారు. కావున మీరు ఈ ప్రకటన చూసుకొని ఈ నెల **25న ఉదయం 10.00గంటలకు** స్వయముగా కాని, అడ్వకేటు ద్వారాకాని హాజరుకాగలరు. అట్లుకాని యెడల గౌరవనీయులైన కోర్టువారు మీ పరోక్షమందు తీర్మానం చేయుదురు.

హియరింగు తేది : 25-4-2024

యు. రవీంద్రనాథ్, అడ్వకేట్,
తర్లుపాడు రోడ్డు, మార్కాపురం-523316.
సెల్ : 9989285859

అంటరానితనంపై పోరాడిన జ్యోతిరావ్ ఫూలే

విశాలాంధ్ర-టంగుటూరు :
టంగుటూరులోని మహాత్మ జ్యోతిరావు ఫూలే 197వ జయంతి వేడుకలను నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లోని బొమ్మల సెంటర్ వద్ద ఫూలే విగ్రహానికి స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ, కెవిపిఎస్, డిహెచ్‌పిఎస్, తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి, కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగాజ్యోతిరావు ఫూలే చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు బొడ్డు వెంకటేశ్వర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మాదాసి వెంకయ్య, బొట్ల రామారావు, అరుణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సతీష్, మురళి మరియు స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలను టంగుటూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు ఫూలేకి నివాళులర్పించి మహిళల విద్య పట్ల ఆయనే చేసిన కృషి అని నిర్వచనం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టంగుటూరు మండల అధ్యక్షులు కామని విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, ఎస్సీ సెల్ నాయకులు ధర్నాసి బ్రహ్మానందం, కస్తూర్తి భాస్కర్, జనసేన టంగుటూరు మండల అధ్యక్షులు కందుకూరి రాంబాబు, టంగుటూరి కృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏం సి డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, పుట్టా వెంకటరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్, కేవీపీఎస్ ఆధ్వర్యంలో

మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతిని కెవిపిఎస్, డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో టంగుటూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ కొండెపి నియోజకవర్గ కార్యదర్శి వేసుకోకు మోజేస్, డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల బాలకోటయ్య, వంశీకృష్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక టిడిపి కార్యాలయం నందు గురువారం జ్యోతిరావు ఫూలే 198వ జయంతి వేడుకలు జరిగాయి. ముందుగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు జ్యోతిరావు ఫూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల దీనాజన బాంధవుడు సమ సమాజ నిర్మాణా కృషివలుడు భవిష్యత్తుభావితరాలకు స్ఫూర్తి ప్రధాత అని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు చెరుకూరి హరికృష్ణ పావు లూరి నారాయణ చౌదరి నన్నూరి నాగేశ్వరరావు వేమా కన్నయ్య నల్లూరి గోపి ఎం బ్రహ్మయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : మహాత్మ జ్యోతిబా ఫూలే 198వ జయంతి సందర్భంగా గురువారం స్థానిక జూనియర్ కాలేజీ వద్దగల ఆయన విగ్రహానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, సామాజిక కార్యకర్త తాళ్లూరి సాల్మరాజ్, దళిత నాయకులు గంధం భాస్కర్, శేష మోషే, ఎం ఈ ఎఫ్ మండల అధ్యక్షులు రాచూరి ఏలియాలు మాట్లాడుతూ సమాజంలో అంటరా నితనం అస్పృశ్యతపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేకు విద్యను అభ్యసించి గర్వించదగ్గ మొదటి మహిళా టీచర్‌గా చేశారని అన్నారు. ఈర్ల కోటేశ్వరరావు, ఓం ప్రకాష్, బీ మస్తాన్రావు, యశ్వంత్ పాల్, గంధం ఏసుదాస్, కంద్రాతి వెంకటనారాయణ, ఎడవల్లి సునీల్, జ్యోతి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలపాటికి మంత్రి మేరుగు పరామర్శ

విశాలాంధ్ర-చీమకుర్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున చీమకుర్తిలోని కొత్తపేట బజార్లో నివాసముంటున్న చీమకుర్తి మండల ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆలపాటి నరసింహారావుని వారి ఇంటి వద్ద పరామర్శించారు. గత మంగళవారం నరసింహారావు తల్లి ఆకస్మిక మృతి చెందిన విషయాన్ని చీమకుర్తి విచ్చేసిన నాగార్జున తెలుసుకొని నరసింహారావు, సోదరుడు శ్రీనివాసరావులను పరామర్శించారు. వారి తల్లి భారతి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. వారితోపాటు లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.జవహర్, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు చలువాది బద్రి నారాయణ,వైసిపి నాయకులు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, సుందరరామిరెడ్డి, పాటిబండ్ల గంగయ్య ఆర్య వైశ్య సంఘ నాయకులు మాజేటి హనుమాన్, చలువాది రమేష్, కొండవీటి ఏడుకొండలు, గాదంశెట్టి హరి, చేబ్రోలు మల్లికార్జున, నేరెళ్ల సుబ్రహ్మణ్యం ఇంకా పలువురు ప్రముఖులు నివాళు లర్పించడం జరిగింది.

ముత్తుముల అశోక్ రెడ్డిని గెలిపించండి

సోదరి గీత

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరులో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే ప్రజల మద్య స్థానికంగా నివాసం ఉండే అశోక్‌రెడ్డిని గెలిపించాలని, వారి సోదరీ గీత ప్రజలను కోరారు. గురువారం ఉదయం బేస్తవారిపేట పట్టణంలోని 1,2,3,4,5,6, వార్డులు, గాంధీ బజారు, నెహ్రూ బజారు, జగన్నాయకుల వీధుల్లో ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో అశోక్‌రెడ్డి గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్య క్రమాలు చేశారని గుర్తు చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో స్థానికంగా నివాసం ఉండే గిద్దలూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డికి మరియు ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి శ్రీ మాగుంట శ్రీనివాసుల రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఫూలే దేశానికి మార్గదర్శకం

విశాలాంధ్ర-కనిగిరి : మహాత్మా జ్యోతిబాపూలే ఈ దేశానికి మార్గదర్శకమని సిపిఐ కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు. గురువారం పూలే 197వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక కార్యకర్త, ఆలోచనాపరుడు, రచయిత, కుల వ్యతిరేక సంఘ సంస్కర్తగా ఆయన రచనలను స్మరించుకునే రోజున జయంతి జరుపుకోవడం హర్షించే విషయం అన్నారు. జ్యోతిబా ఫూలే, అతని భార్య సావిత్రీబాయి ఫూలేతో కలిసి భారత దేశంలో మహిళా విద్య కోసం పోరాడారు. దేశంలో మహిళలకు పాఠశాల విద్యను సులభతరం చేసిన మొదటి వ్యక్తి. జ్యోతిరావ్ గోవిందరావు ఫూలే భారతదేశంలో అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశారనీ గుర్తు చేశారు. సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ జ్యోతిరావు గోవిందరావు ఫూలే సమాజానికి చేసిన సేవలను గౌరవించడం కోసం భారతదేశంలో సామాజిక సమస్యలను పరిష్కరించడంలో సాధించిన పురోగతిని ప్రతిబింబించడానికి ఇది ఒక అవకాశం అని అన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన జ్యోతిరావు ఫూలే

విశాలాంధ్ర-ఒంగోలు :
బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు, సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని గురువారం ప్రకాశం జిల్లా తెదేపా కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు పూలే అని ఆయన తెలపారు.జ్యోతిరావు పూలేతో పాటు ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని, మహిళ అభ్యున్నతి కోసం పాటుబడిన మహెూన్నత వ్యక్తులని కొనియాడారు.వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించడమే కాకుండా, భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన వ్యక్తిగా చరిత్రకెక్కాడని, విద్య అందరికి సమానంగా అందాలని విద్య యొక్క అవశ్యకతను తెలియజెప్పిన మొదటి సంస్కర్త పూలే అని కొనియాడారు. ఆయన ఆశయాలని ఆదర్శంగా తీసుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. బీసీల అభ్యున్నతి కోసం అన్ని సామాజిక వర్గాలకు చట్టసభల్లో మొట్టమొదట అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీనే అని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీ సబ్ ప్లాన్ తీసుకుని వచ్చి బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ సామాజిక వర్గంలోని వెనుక బడిన విద్యార్థుల ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లి చదువుకునేందుకు 15 లక్షల రూపాయలు ఇచ్చినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు.వై.సి.పి. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి బీసీలను పూర్తిగా మోసం చేశాడని బీసీ కార్పొరేషన్ ఎత్తివేసారని, అలాగే బీసీలకు చట్టసభల్లో ఇచ్చే రిజర్వేషన్లు కూడా తీసివేశారని, బిసి నిధులను దారి మళ్ళించారని జనాభా ప్రాతిపదికన 150 కులాలు ఉన్నటువంటి ఈ రాష్ట్రంలో 50 శాతం ఉన్నటువంటి బీసీలకి నిధులు పరంగా ఖర్చు పెట్టేది కనీసం 10 శాతం కూడా లేదని ఈ వైసీపీ ప్రభుత్వం బీసీలను ఎంత చిన్నచూపు చూస్తుందో అర్థం అవుతుందని దీనిని బీసీ నాయకులు అందరూ గ్రహించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.

నూకసాని బాలాజీ

సామాజిక ఉద్యమకారుడు జ్యోతిరావు పూలే

కలెక్టర్ రంజిత్ బాషా

విశాలాంధ్ర - బాపట్ల : సామాజిక ఉద్యమకారుడిగా చరిత్రలో నిలిచి పోయిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని గురువారం స్థానికంగా ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అణగారినవర్గాల అభ్యున్నతికి చైతన్య ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకులు జ్యోతిరావు పూలే అని ఎన్నికల అధికారి తెలిపారు. సామాజిక ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకుడిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా

బీసీసంక్షేమశాఖ అధికారి నర్సారెడ్డి,బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరికి జనసైనికుల మద్దతు

విశాలాంధ్ర - మార్టూరు : ప్రజా కూటమి ఉమ్మడి అభ్యర్థి టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు జన సైనికులు మద్దతు తెలిపారు.గురువారం ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాద రావినూతన భానుప్రకాష్,కంచర్లపల్లి పెద్దన్న, వేరువ శ్రీనివాసరావులు వారితో పాటు టీడీపీ నేతలు ముప్పాళ్ళ ప్రసాద్,మన్నె చింపిరయ్యలు ఉన్నారు.ద్రోణాదుల గ్రామం గ్రామానికి చెందిన జనసైనికులు ఎమ్మెల్యే ఏలూరికి మద్దతు తెలిపారు.పసుపులేటి వెంకట రావు, పసుపులేటి శ్రీనివాసరావు, కోటగిరి రామ కృష్ణ, హరిదాసుల శ్రీనివాసరావు,కోటగిరి శ్రీనివాస రావు, కోటగిరి ఆంజనేయులు,వినీపల్లి శ్రీనివాస రావు, గాయాల వీరాంజనేయులు,కోటగిరి సురేష్, కోటగిరి సాంబశివరావు,తిమ్మిశెట్టి సాయి కృష్ణ, చీరాల శ్రీకాంత్,చీరాల సుధీర్,కోటగిరి విష్ణు, తిమ్మిశెట్టి ప్రసాద్,హరిదాసుల సుబ్రహ్మణ్యం, కోట గిరి నాగేశ్వరరావు,మాదాసు పవన్,బండి పవన్, కోటగిరి అఖిలందావు తదితరులు ఉన్నారు.

టీడీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం తరగుడిపాడు ఎస్సీ మాదిగ పల్లెలో వైసీపీని వీడి టీడీపీలోకి 30 కుటుంబాలు చేరాయి. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయకుమార్ వారి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. వైసీపీ ప్రభుత్వం తమకు న్యాయం జరగలేదని, తమ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని,స్ట్రీట్ లైట్లు సరిగా లేవని వారన్నారు. పిడతల పూడి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసిపి నుండి టిడిపి జనసేన ఉమ్మ డి అభ్యర్థి విజయకుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రెటరీ అడకాస్వాములు, చీమకుర్తి టీడీపీ మండల అధ్యక్షుడు గొట్టిపాటి రాఘవరావు, తొర్రగుడిపాడు టీడీపీ సీనియర్ నాయకులు యానం వెంకటేశ్వర్లు, మొండితోక ఆహరోన్, తదితరులు పాల్గొన్నారు.

అనంతవరంలో టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని అనంతవరం గ్రామంలో మహిళలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గం బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు.ఎంపీ అభ్యర్థి టి.కృష్ణ ప్రసాద్‌లను మంచి మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి మహిళలను కలుస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే,పిల్లల భవిష్యత్ బాగుండాలన్న,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుదే తారక రామారావు,కొరటాల వంశీకృష్ణ,నిమ్మల సాంబశివరావు, పెరవల్లి వెంకట్రావు తదితర నాయకులు మహిళా కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.

పోరాట యోధుడు జ్యోతిరావు పూలే

బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గిద్దలూరు : పట్టణంలోని జ్యోతిరావు పూలే పార్క్‌లో బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ అందరికీ విద్య అందించాలనే సంకల్పంతో తన సహ ధర్మచారిణి అయిన సావిత్రి భాయిపూలే చే బాలికల పాఠశాల స్థాపించి అన్ని వర్గాలకు విద్య ను అందించాలని, భావి తరాలకు గొప్ప దార్శనికతను అందించి, సత్య శోధక్ సమాజం ద్వారా సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలను ప్రాలదోలి, విజ్ఞానం వైపు జాతిని నడిపించిన భారతదేశపు తొలి సామాజిక ఉద్యమకారులు, అంటరానితనం పై పోరాటం చేసి, వెనుక బడిన బడుగు, బలహీన వర్గాల హక్కులు కోసం, మహి ళలకు విద్య అవకాశం కల్పిం చిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతి రావుపూలే అని అన్నారు. వీరి జయంతి ఏప్రి ల్ 11వ తేదీని ప్రభుత్వ సెలవు దినంగా ప్రక టించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమం లో వెంకటేశ్వర్లు, అశ్వనికుమార్, బాలరంగ య్య, గురవయ్య,వరప్రసాద్, పాండు, రమేష్, శివకుమార్, సుధాకర్, రమణ పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన నారాయణరెడ్డి

విశాలాంధ్ర - సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త నియోజకవర్గ వైసీపీ ముఖ్య నాయకులు ముత్యాల నారాయణరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహ న్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సిద్ధం సభ మీటింగ్ సందర్భంగా దర్శిలో మేమంతా సిద్ధం బస్సు యాత్ర క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకులతో మాట్లాడుతూ కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ గెలుపుకు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, బి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

నేడు వైసీపీ కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర-ముండ్లమూరు :ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పరి చయ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 6 గంటలకు స్థానిక తాళ్లూరు రోడ్డులో గల వైయస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించ నున్నట్టు మండల ఇన్‌చార్జ్ వెంకటరత్నం గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ ప్రచార కార్య క్రమంలో తీసుకోవాల్సిన చర్యలపై నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి దర్శి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వెంకాయమ్మ పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.మండలంలోని పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ అధ్య క్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఏఎంసి డైరెక్టర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు, వార్డు మెంబర్లు, నాయకులు ప్రజా ప్రతినిధులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

రంజాన్ తోఫా అందజేత

విశాలాంధ్ర - సంతనూతలపాడు : మండలంలోని పేర్నమిట్ట గ్రామ 41వ డివిజన్ ఉత్తర బజార్‌లోని మసీదులో గురువారం భక్తిశ్రద్ధలతో రం జాన్ వేడుకలు 41వ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస పవన్ ఆధ్వర్యంలో జరి గాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన టీడీపీ బిజెపి ఉమ్మడి అభ్యర్థి విజయ్ కుమార్ జనసేన ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ సమన్వయ కర్త కందుకూరి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ముస్లిం సోదరులకు శుభాకాం క్షలు తెలిపి 50 ముస్లిం కుటుంబాలకురంజాన్ తోఫా అందించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు నగర ప్రధాన కార్యదర్శి వాసు, నగర సం యుక్త కార్యదర్శి శ్రీమన్నారాయణ చల్లా కృష్ణ తిరుమలశెట్టి రాము, పూర్ణ చంద్రరావు, సుబ్బారావు, అంకబాబు గంగిశెట్టి రాముడు, మోహన్ కృష్ణా, గోవింద్ వెంకటేశ్వర రెడ్డి దగ్గుపాటి హనుమంతరావు,శ్రీను, రామారావు శ్రీను ,షేక్ మీరావలి ,పర్వతరెడ్డి శేషయ్య పాల్గొన్నారు.

నేడు వడ్డెర ఆత్మీయ సదస్సు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : నేడు ఉదయం 11 గంటలకు వడ్డెర వైసీపీ ఆత్మీయ సదస్సు నిర్వహించనున్నట్టు వడ్డెర వైసీపీ సేవదళ్ కమిటీ జిల్లా కార్యదర్శి అలుగుల లక్ష్మయ్య తెలిపారు. ఎర్రగొండపాలెంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం నిర్వహించబడునని. తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ హాజరవుతారని, వడ్డెర సంఘం నాయకులు, పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలియజేశారు.

ఘనంగా యల్లేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల ఎంపీపీ గుమ్మా పద్మజ భర్త ప్రకాశం జిల్లా వైయస్సార్సీపి సెల్ ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్ యాదవ్ జన్మ దిన వేడుకలు కటకానిపల్లి గ్రామం లో, యర్రగొండపాలెం వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సమక్షంలో కార్యకర్తలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీనాయకులు, కటకానిపల్లె గ్రామ వైసీపీ కార్యకర్తలు, యాదవ సోదరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా : గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర- దర్శి : దర్శి నియోజకవర్గ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి నగర పంచాయితీ పరిధిలోని 9, 11 వార్డులో ప్రచారం నిర్వహిం చారు. పార్టీ నాయకులు కార్య కర్తలు నడుమ ప్రచారం జరుగు తుంది. ఎన్నికల ప్రచారంలో అడి గిన హామీ ఇస్తున్నారు. దర్శి నియోజకవర్గంలో నిర్లక్ష్యం కారణంగానే సమ స్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నారపుశెట్టి పాపారావు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పొరగాలయ్య, కోటేశ్వరరావు, పుల్లలచెరువు చిన్న శోభ రాణి, పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గరికెపాటికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - దర్శి : జనసేన దర్శి నియోజకవర్గ ఇన్చార్జిగా నియ మితులైన గరికపాటి వెంకట్‌కు దర్శి నియోజకవర్గ జనసైనికులు ఘన స్వాగ తం పలికారు. పులిపాడు శివాలయం వద్ద నుండి భారీ ర్యాలీగా పార్టీ కార్యాల యానికి చేరుకున్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం అయ్యారు. జనసేన బిజెపి కూటమి అభ్యర్థిని మనమందరం గెలిపిం చుకోవాలని కార్య కర్తలతో చెప్పారు. అందరం కలిసి అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ రాక్షస పాలనకు చరమగీతం పాడాలంటే ప్రభుత్వం మార్పు తప్పనిసరని అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయమరకే ఈ పొత్తులు జరిగాయని అన్నారు. పార్టీ నాయకులు ఇర్షద్ కుటుంబాన్ని పరామర్శించారు.

గ్రూప్-2 అభ్యర్థులకు అభినందన సభ

విశాలాంధ్ర - చీరాల : విద్య యొక్క అంతిమ లక్ష్యం జ్ఞానం సంపాదించడం కాదని సంపాదించిన జ్ఞానాన్ని సమాజాభివృద్ధికి ఉపయోగిం చడమని పలువురు వక్తలు పేర్కొన్నారు.ఇటీవల విడుదలైన గ్రూప్-2 ప్రిలి మ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు గురువారం సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఎస్.ఎం.ఎల్.జె కళాశాలలో ఉచిత కోచింగ్ ద్వారా 35 మంది అర్హత సాధించడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో జయాశీలరావు, పుష్పరాజు, శీలం విద్యాసాగర్, రవికుమార్, గోసాల రమేష్, బాబురావు, భగవాన్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అండగా ఉంటా : మాల కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెదేపా,భాజపా,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను ఆశీర్వ దించి గెలిపిస్తే అందరికీ అండగా ఉంటానని మద్దులూరి మాల కొండయ్య అన్నారు.స్థానిక మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాపారులకు అండగా నిలిచేది టీడీపీనేనన్నారు. వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.చీరాల నవాబ్ పేటలోని ఈద్గా ప్రార్థనాస్థలం వద్ద రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆత్మీయతను పంచుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.టిఎన్ఎస్ఎఫ్ బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కొమ్మూరి మహేంద్ర ఆధ్వ ర్యంలో ఐక్యనగర్, మేరీ క్రిస్టియన్ పేట, మరియమ్మ పేటలకు చెందిన 50 మంది కొత్తగా ఓటు వచ్చిన యువత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువ నాయకులు గౌరీ అమర్నాథ్ కలిసి తమ మద్దతును తెలిపారు.మండలంలోని దేవి నూతల గ్రామవాసులు ఏడుకొండలు ఆధ్వర్యంలో కొండయ్యకు మద్దతు తెలిపారు.వారికి కొండయ్య, యువ నాయకులు మహేంద్రనాథ్ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేశాయిపేటలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించి బీసీ డిక్లరే షన్ ప్రయోజనాలను దృష్టిలో వివరించారు. జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు.ఈ కార్యక్రమాల్లో పరిశీలకుడు ఉమామహేశ్వర రావు,తెదేపా,భాజపా,జన సేన స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : సమాజంలోని అసమానతలు, అజ్ఞానాలకు కులవైషమ్యాలే కారణమని,సమాజంలో స్త్రీ వెనుకబాటుతనానికి, అణచివేతకు విద్య,జ్ఞానం లేకపోవటం కారణమని బీఎస్పీ నాయకులు కాటి మార్క్,గొర్రెపాటి రవి కుమార్,భగత్ సింగ్ అన్నారు.బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం 197వ జయంతి సందర్భంగా చీరాల గడియారస్థంభం కూడలిలో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు కాటి మార్క్,గొర్రెపాటి రవి కుమార్,భగత్ సింగ్ మాట్లాడుతూ మనుషులంతా సమాన మేనని ఈ బేధ భావాలు మనం సృష్టించుకున్నవేనని ప్రచారం చేశా రన్నారు. ఈకార్యక్రమంలో సంగీతరావు,కుంచాల పుల్లయ్య, వంశి, చంటి, శివప్రసాద్, అర్జునరావు, సుధాకర్, వాసు, పాల్గొన్నారు.

తెలుగు పంచాంగం ఆవిష్కరణ

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని రామన్నపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి దేవస్థానం వద్ద జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం సందర్భంగా పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు బండారు పిచ్చయ్య శారదాంబ జ్ఞాపకార్థం వారి కుమారుడు మోహన్ రావు కోడలు ప్రవంతి ఉగాది తెలుగు పంచాంగం ముద్రించి ఇచ్చారు. వారి పెద్దలు జ్ఞాపకార్థం జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఏరాసు అరుణ్ బాబు,జిల్లా దేవాం గ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షులు బండ్ల తిరుమలా దేవి జడ్పిటిసి వేట పాలెం వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బండ్ల బాబు, చల్లా విజయ్, బండ్ల సురేంద్రబాబు ,విజయ,బుసల రామలక్ష్మి,రేణుకా దేవి, రాధాదేవి, బుసల ఆదిలక్ష్మి,రమాదేవి జ్ఞానమాంబ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలోమజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - ఒంగోలు : రంజాన్ పండుగను పురస్కరించుకొని స్థానిక గద్దల గుంటలోని ఈద్గా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విచ్చేసిన ముస్లిం సోదరులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి , ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి బిఆర్‌గౌస్ పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాం క్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ 30 రోజుల కఠోర ఉపవాస దీక్ష చేసి, పండుగరోజు ఉప వాస దీక్షలను విరమిస్తారని ప్రపంచ మాన వాళికి దానగుణం తెలియజేయడానికి నిదర్శ నంగా పవిత్ర రంజాన్ పండుగ జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్ ,కరిముల్లా ఖాన్ ,జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కిషోర్ ,షేక్ సుభానీ , ప్రసాద్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రజల కోసం నిరంతరం తపిస్తూ పనిచేసే వైపాలెం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాడిపర్తి చంద్రశేఖర్ ఒం గోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైసీపి రాష్ట్ర కార్యదర్శి, వైపాలెం నియోజకవర్గ పార్టీ పరిశీల కులు వెన్నా హనుమారెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన బుధ, గురువారాల్లో దోర్నాల మండలంలోని చింతల అగ్ర హారం, కాటకానుపల్లె గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్‌తో కలిసి విస్తృతంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వెన్నా మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమం ఏపీ రాష్ట్రంలో జరిగిందని, వెనుకబడిన పశ్చిమ ప్రకాశం పై ముఖ్య మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పను లను పూర్తిచేసి జాతికి అంకితం చేశారని అన్నారు. అలాగే మార్కాపురం నియోజకవర్గంలో రూ.450 కోట్లతో మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేశారని అన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని పార్టీలకు, వర్గాలకు రహితంగా ఆదరించాలని పార్టీ పరిశీలకులు వెన్నా హనుమారెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్ మాట్లాడుతూ జరుగ నున్న ఎన్నికల్లో తనను గెలిపిస్తే నిరంతరం ప్రజ లకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తా నని ఓట ర్లకు విజ్ఞప్తి చేశారు. నియోజక వర్గంలో గతంలో వైసిపిని ఏ విధంగా ఆదరించారో, అదేవిధంగా ఈ ఎన్నికల్లో కూడా తనకు సహకరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

పూలే జీవితం నేటి యువతకు ఆదర్శం

అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : జ్యోతిరావు పూలే జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. సంఘసంస్కర్త సామాజిక తత్వవేత్త సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రప టానికి అడిషనల్ ఎస్పీ పూలమాల వేసి ఘన నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసం స్కర్త, ఉద్యమకారుడని, సతీసహగమనం, అంట రానితనం వంటి అనేక సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, కుల వ్యవస్థ నిర్మూలనకు పాటు పడ్డారని,బాలికలు, బడుగు, బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధి కోసం, మానవ హక్కుల కోసం పోరాడిన మహోన్నత ఉద్యమకారుడని కొని యాడారు. వితంతువుల పట్ల వివక్షను ఖండించారని, బాలి కలు, మహిళల విద్య కోసం ఎనలేని కృషి చేశారని, పూలే బాలికల విద్య కోసం 1848లో పూణేలో పాఠశాల స్థాపించి స్త్రీ విద్య ను ప్రోత్స హించారని ,అలాంటి మహనీయుని జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని, ఆ మహనీయుని అడుగు జాడలలో నడిచి సమ సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్ర మంలో వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివా సరెడ్డి, బాపట్ల సెబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఐటి కోర్ ఎస్సై రసూల్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రంజాన్ పర్వదినం పవిత్రతకు ప్రతీక, అటువంటి రంజాన్ పండుగను మండల కేంద్రమైన దోర్నాల్లో మండలంలోని పలు గ్రామాల్లో తదితర గ్రామాల్లోని ముస్లిం ముస్లిం సోదరులు గురువారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. నెలరోజులపాటు క్రమం తప్పకుండా ఉపవాస దీక్షలను ఆచరించడంతో పాటు ఐదు పూటలా నమాజ్, రాత్రి వేళల్లో తరావీహ నమాజ్ ను ఆచరించిన ముస్లింలు పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థన లు చేశారు. ప్రార్థన అనంతరం కబరస్థానకు చేరుకొని తమ కుటుంబ పెద్దల కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాలు చేశారు.

సమ సమాజ నిర్మాణ వైతాళికుడు పూలే

విశాలాంధ్ర - ఒంగోలు : తరతరాల అణిచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని దళిత హక్కుల పరి రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. గురువారం ఒంగోలు దామోదర సంజీవయ్య మార్కెట్ ఎదురుగా ఉన్న పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ శాఖ పూలే 198వ జయంతి వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నీలం నాగేంద్ర మాట్లాడుతూ, విద్య వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానత్వం నిర్మూలించడానికి పూలే తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. సమాజం విద్యాపరంగా ఎదిగినప్పుడే అభివృద్ధి చెందుతుందని కాంక్షించిన దూరదృష్టి కలిగిన సామాజిక తత్వవేత్త అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి రామిశెట్టి శ్రీలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎం. అంజల, ఆర్డీఓ సుబ్బారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బంక చిరంజీవి, మాల మహానాడు నాయకులు కాకుమాను రవి పాల్గొన్నారు.

రాజ్యాధికారంతోనే పూలే ఆశయాలు సాధించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాజ్యాధికారంతోనే పూలే ఆశ యాలు సాధించాలని సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీని వాసరావు అన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సమాజవాది పార్టీ జిల్లా కార్యాలయం మేధ కాలేజీ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి మేధ శ్రీనివాసరావు పార్టీ కార్యకర్తలుతో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ నాడు జ్యోతిరావు పూలే విద్య యొక్క ఆవశ్యకతను గుర్తించి తన శ్రీమతి సావిత్రిబాయి పూలేకు వ్రాయడం, చదవడం, నేర్పించి స్త్రీలకు తొలిసారి స్కూల్ ఏర్పాటు చేయటమే కాకుండా బీసీ బడుగు బలహీన వర్గాల వారి సామాజిక ఆర్థిక అభివృద్ధి కేవలం విద్య ద్వారానే సాధ్యం అని ఈ వర్గాలలో విద్యావ్యాప్తికి అవిరళ కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ బీసీ నాయకులు మద్దిబోయిన తాతయ్య,పిన్నిబోయిన వెంకటేశ్వర్లు,మొర్ల చిన్న వెంకటేశ్వరరావు,బోయిన సూరిబాబు,దర్శి భాస్కరరావు,కొమ్మనబోయిన ఫణి కుమార్,రిటైర్డ్ లెక్చరర్ స్వామి, అడ్వకేట్ అంగలకుదురు నటరాజన్, బహుజన నాయకులు కాంద్రు శరత్ కుమార్, సీనియర్ జర్నలిస్టు రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

14వ సారి రక్తదానం

విశాలాంధ్ర - గిద్దలూరు : గిద్దలూరుకు చెందిన వైయస్ఆర్ సేవా దళ్ మెంబర్ దిలీప్ కుమార్ రెడ్డి 14వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటు కున్నారు. గురువారం పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యశాల చికిత్స పొందుతు న్నారు. ఒక వ్యక్తికి అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణాలు నిలబెట్టాలని కోరారు. రక్తదానం చేసిన దిలీప్ రెడ్డిని పలువురు అభినందించారు.

ఇఫ్తార్ విందులో దద్దాల

విశాలాంధ్ర - పామూరు : కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా రంజాన్ పండుగ సందర్భంగా గురువారం తన నివాసంలో జరిగిన ఇఫ్తార్ విందుకు కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారా యణ యాదవ్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా రంజాన్ శుభాకాంక్షలు ఒకరినొకరు తెలుపుకున్నారు. అనంతరం మైనార్టీ సెల్ నాయ కులు బారా షరీఫ్ నివాస గృహానికి దద్దాల నారాయణ వెళ్లి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దద్దాల నారా యణ యాదవ్ మాట్లాడుతూ కనిగిరి నియోజక వర్గ ప్రజలందరికీ అల్లా ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బారా షరీఫ్ కుటుంబ సభ్యులు నారాయణ యాదవ్‌ను సత్కరించారు. కార్యక్రమాలలో వైసీపీ మం డల అధ్యక్షులు గంగసాని హుసేన్‌రెడ్డి, సీనియర్ నాయకులు రామిరెడ్డి, వెలి గండ్ల జడ్పిటిసి తిరు పతిరెడ్డి, వైస్ఎంపీపీ రఫీద్, మాజీ వైస్ ఎంపీపీ రాంబాబు, బుజ్జి, ఎంపీటీసీ అబ్దుల్, భాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాజారావు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గుదే రాజారావును బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి ప్రకటించినట్లు జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు తెలిపారు. ప్రజలే పాలకులుగా బహుజనులకు రాజ్యాధికారాన్ని చేరవేయ టంలో బహుజన సమాజ్ పార్టీ కృతనిశ్చయంతో ఉంద న్నారు. రాబోవు ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న లలిత్ సాగర్

విశాలాంధ్ర - దర్శి : రంజాన్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించు కున్నారు. దర్శిపట్నంలోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీ భర్త లలిత్ సాగర్ పాల్గొని ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలియజేసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

కూటమి అధికారంతోనే ప్రజా సంక్షేమంసాధ్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అద్దంకి : ప్రజా సంక్షేమం కూటమి అధికారంతోనే సాధ్యమని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు గురువారం పట్టణంలోని 7వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్, ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకుంటూ తెదేపా అధికారంలోకి రాగానే చేపట్టబోయే పథకాలను వివరిస్తూ వచ్చే నెల 13 న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని ప్రజలకు సేవ చేస్తే అండగా ఉంటాం, అధికారంలోకి రాగానే వాలం టీర్ల వేతనాలు రూ.10 వేలకు పెంచుతాం,వాలంటీర్ల స్థాయి మేరకు శిక్షణ ఇప్పించి వారి ఆదాయాన్ని పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన, బిజెపి నేతలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా ఉంటా : శివప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలోని ముస్లింలకు అండగా ఉండాలని దర్శి వైసీపీ శాసనసభ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి ప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్ ముబారక్ తెలి పారు. సామూహిక ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులు అందరితో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా పమిడి రమేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- దర్శి : దరిశి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పమిడి రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాగుంట శ్రీనివాసరెడ్డి తన యుడు, దర్శి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లక్ష్మీ భర్త డాక్టర్ కడియాల లలిత సాగర్‌తో పుట్టినరోజు వేడుకలు నిర్వహించు కున్నారు. సాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్ర మం నిర్వ హించారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ పమిడి రమేష్ దర్శి నియోజకవర్గంలో గతంలో సమన్వయకర్తగా పని చేశారని వారు తెలుగు దేశం పార్టీ అభ్యర్థులను గెలుపుకు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో యువత సాగాలి

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరిలో మహాత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మహాత్మ జ్యోతిబాపూలే విగ్ర హానికి కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం అస్పృశ్యతపై అలు పెరుగని పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. మహనీయుల అడుగు జాడల్లో యువత ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి ,పి డి సి సి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి , పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజ్, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ నాయకులు కట కల వెంకటరత్నం, ఎంపీటీసీ నాగేశ్వరరావు, కనిగిరి పట్టణ ఎస్సీ సెల్ కిషోర్, బి టి ఏ మాజీ అధ్యక్షులు ప్రతాప్, ఎస్సీ నాయకులు బ్రహ్మయ్య, బీసీ సెల్ నాయకులు ద్రోణాదుల చెంచులు, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, కమ తం రమణారెడ్డి, సిఎస్పురం యూత్ అధ్యక్షులు బొర్రాజు రమణయ్య, రమేష్, పలుకూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకుంటాం : ఆర్వో

విశాలాంధ్ర - గిద్దలూరు : గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణ అధికారి ఆర్ఓ నాగ జ్యోతి గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్ద లూరు నియోజకవర్గ పరిధిలో మొత్తం 284 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఇందులో 56 సమస్యాత్మక మైన ప్రాంతాలుగా గుర్తించామని ఆర్వో నాగజ్యోతి చెప్పారు. ఇప్పటివరకు ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన పదిమంది వాలంటరీలను తొలగించి, ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేస నట్టు తెలిపారు. వస్తున్న ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరలో పరిష్కర్తి న్నామని చెప్పారు. 80 సంవత్సరాలు వయసు దాటిన వారికి ఇంటి వద్ద ఓటు వేసే సదుపాయాన్ని కల్పిస్తామని అన్నారు. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని ఆర్వో నాగజ్యోతి తెలిపారు.

నరసింహారెడ్డిని కలిసిన పారిశ్రామికవేత్త యారవ

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మండలానికి చెందిన యువపారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు గురువారం మర్యాదపూర్వకముగా కలసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పామూరు మండలంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఆయన వెంట ఆర్ఆర్ రఫీ, ముబీన మౌలాలి, పాతూ మస్తాన్, ఈస్లిమ్ తదితరులు పాల్గొన్నారు.

మానవతా సంస్థ విశేష సేవలు

విశాలాంధ్ర - పామూరు : పట్టణంలో మానవత సమస్థ ఏర్పడి అనతి కాలమైనప్పటికీ సభ్యుల విశేష కృషితో సేవా కార్యక్రమాలు చేపట్ట డంలో మొదటి స్థానంలో ఉన్నట్లు చెప్పవచ్చు. ప్రార్థివ దేహాల కోసం సమస్త ఆధ్వర్యంలో దావతుల సహ కారంతో మూడు ఫ్రీజర్లు అందు బాటులోకి తేవడం, పేద వికలాం గులకు చైర్స్ సమకూర్చడం, ఆర్థికం గా సహాయం చేయడం లాంటి కార్యక్రమాలను చేపడుతున్న మానవతా సంస్థ ఒక అడుగు ముం దుకేసి పార్థివ దేహాలను తరలించుటకు చేసేశాంతి రథమును గురువారం ప్రారంభించారు. రూ. 5 లక్షల విలువ చేసే శాంతి రథమును షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ హైదారాబాద్, మరియు కల్లూరి రామి రెడ్డి, రమాదేవి దంపతుల ఆర్థిక సహాయంతో సమకూర్చుకున్నారు. కార్యక్ర మంలో సమస్త చైర్మన్ కల్లూరి రామిరెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు గంగ సాని హుస్సేన్ రెడ్డి, అంబటి కొండారెడ్డి డైరెక్టర్, దర్శి మనోహర్ కార్యదర్శి, వెండి దండి వెంకటేశ్వర రెడ్డి కన్వీనర్, ఇమ్మడి సెట్టి కిషోర్ వైస్ చైర్మన్, కొరివిరమణయ్య కోశాధికారి, పాబోలు శివ డైరెక్టర్, పి.మాల్యాద్రి డైరెక్టర్, జొన్నలగడ్డ గోవిందయ్య డైరెక్టర్, కె. నాగేశ్వర్ రావు డైరెక్టర్, షేక్ బాషా మొహిద్దిన్ సహకార్యదర్శి, శాంతిరథం నిర్వాహకులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలోకి 20 కుటుంబాలు

విశాలాంధ్ర-సింగరాయకొండ : వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రోజురోజుకు తెలుగుదేశం పార్టీలో చేరికలు పెరుగుతున్నాయని కొండపి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలంలోని పాత సింగరా య కొండ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గోకరాజు పాపయ్య నాయుడు ఆధ్వ ర్యంలో సుమారు 20 కుటుంబాలు వైసీపీని వీడి దామచర్ల పూర్ణచంద్రరావు ఎమ్మెల్యే స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్య మని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేల్పుల సంగయ్య చీమకుర్తి కృష్ణ, సన్నిబోయిన శ్రీనివాసులు, సన్నిబోయిన వెంకటేశ్వర్లు కోనపురెడ్డి సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఓటుని వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - హనుమంతునిపాడు : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో మనో ధైర్యాన్ని నింపేందుకే పోలీసుల కవాతు నిర్వహిం చడం జరుగుతుందని ఎస్సై.పులి.శివనాగరాజు అన్నారు. గురువారం హనుమంతునిపాడు మం డల పరిధిలోని వాలిచర్ల గ్రామంలో 60 మంది సిఆర్పీఎఫ్ బలగాలతో పోలింగ్ కేంద్రాల పరిధిలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగ రాజు మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రా ల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావ రణంలో ఎన్నికలు జరిగే విధంగా చూడటమే తమ లక్ష్యం అన్నారు. అలానే శాంతిభద్రతల పరిరక్ష ణకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కుకు స్వేచ్ఛగా వినియోగించుకోనేందుకు ప్రజలకు భరోసా కల్పించేందుకే కవాతు నిర్వహించామని వారు తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించు కోవాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు. అలానే ఎన్నికల్లో భాగంగా కనిగిరి చేరుకున్న సిఆర్పీఎఫ్ బలగాలతో పట్టణాలలో మండల కేంద్రాల్లో సమస్యాత్మక గ్రామాలలో పోలీసుల కవాతు నిర్వహించి ఓటర్ల లో మనోధైర్యాన్ని నింప మన్నారు. త్వరలో జరగ నున్న ఎన్నికల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ఎటు వంటి కేసులు నమోదైన ఆ కేసులు జీవితాంతం వెంటా డుతూనే ఉంటాయని తెలిపారు. బంగారు భవిష్యత్తు కలిగిన యువకులు ఎటువంటి అవాంఛనీయ సం ఘటనలకు పాలపడకుండా ఉండాలని మంచి ఉద్యోగాలు సంపాదించుకునేలా ఉన్నతమైన భవి ష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ గెలుపే బీసీల భవిష్యత్

టీడీపీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ

విశాలాంధ్ర - కనిగిరి : టీడీపీతోనే బీసీల భవిష్యత్తు, డాక్టర్ ఉగ్ర తోనే వెనుకబడిన కనిగిరి అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ తెలియజేశారు. గురువారం స్థానిక అమరావతి గ్రౌండ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి దుర్మా ర్గపు పాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. జగన్ ప్రజలకు చేసింది ఏమీ లేదని అందుకే ప్రతిపక్షాలు ప్రశ్నిస్తాయని ఓటమిని అంగీకరిస్తూ మీకు ఏదైనా మంచి జరిగితే ఆదరించాలని అడుగుతున్నాడని విమర్శించారు. 56 కార్పొ రేషన్లు ఏర్పాటు చేసి 56 పైసలు కూడా ఇవ్వకుండా బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేశారన్నారు. చంద్రబాబు సారధ్యంలో టిడిపి అధికారంలోకి రావా లని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. చంద్రబాబుతోనే సంపద సృష్టించడం ప్రజలకు పంచడం, సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకా లను ప్రజలు ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వెనుకబడిన కనిగిరి అభివృద్ధి సేవా తత్పరత కలిగిన గొప్ప నాయకుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నర్సింహారెడ్డి తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఉగ్ర విజయం నల్లేరు మీద నడకలాగా సాగుతుందన్నారు. డాక్టర్ ముక్కు ఉగ్ర నర్సహారెడ్డి మాట్లాడుతూ ఫేక్ ప్రచారాలతో దుష్ప్రచారం చేయడం వైసీపీకి అలవాటుగా మారిందన్నారు. బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరిపై అలాగే పెన్షన్లు పై మాట్లాడిన విషయాన్ని ఎడిట్ చేసి దుష్ప్రచారం చేయడం కుట్రపూరితమన్నారు.దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం అన్నారు.వైసీపీ చేస్తున్న ఇలాంటి తప్పుడు ప్రచా రాలు ప్రజలు నమ్మవద్దన్నారు. గత 16 ఏళ్లుగా కనిగిరి నియోజకవర్గంలో 25 వేల మందికి కంటి ఆపరేషన్లు చేయించి వృద్ధులకు అండగా ఉన్నట్లు తెలి పారు.వివిధ పనులు నిమిత్తం కనిగిరి వచ్చే పేదలు కోసం అన్న కాంటీన్ ఏర్పాటు చేసి పెదలకు చేదోడుగా ఉంటున్నట్లు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. తాను పుట్టిన కనిగిరి ప్రాంతం అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకుడిని ప్రజలు ఎన్నుకోవాలి అన్నారు. ఈ సమావేశంలో కనిగిరి పట్టణ, మండల అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి, బేరి పుల్లారెడ్డి,షేక్ ఫిరోజ్, రాజు, గోన ప్రతాప్, విజయ భాస్కర్ రెడ్డి, పాలూరి సత్యం, చింతలపూడి తిరుపాలు, సిహెచ్ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - వెలిగండ్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని విజయవంతం చేయాలని తెలుగుదేశం ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్ అన్నారు. మండలంలోని తెలుగుదేశం కార్యాలయంలో ఈ నెల 14వ తేదీ జరగనున్న అంబేద్కర్ 133 జయంతి కనిగిరిలోని అమరా వతి గ్రౌండ్స్ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న జయంతి కరపత్రాన్ని మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంక ట్రెడ్డి అధ్యక్షతన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ఎస్సీల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని, దళితులు పడుతున్న అవ స్థలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ఇంచార్జ్ వెంకటసుబ్బారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దన పూడి సాల్మన్ రాజ్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూ పాల్ రెడ్డి, కొండు విజయ భాస్కర్‌రెడ్డి మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీ గా కాశయ్య, టిడిపి అధికార ప్రతినిధి గంజి రాజశేఖర్ రెడ్డి, వెన్న రమణారెడ్డి బొబ్బ భూపాల్, చందా బాలకాశిరెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాన్‌డీర్ ఏసీ క్యాబిన్ ట్రాక్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - మార్కాపురం : వ్యవసాయ రంగంలో ఆధునిక టెక్నాలజీని పరిచయం చేస్తూ పట్టణంలోని కాలేజీ రొడ్ లోని మార్కెట్ యార్డు సమీపం లో ఉన్న జాన్ డీర్ ట్రాక్టర్ షో రూమ్ లో ఏసి క్యాబిన్ తో ఉన్న కొత్త మోడల్ 5075 ఈ ట్రాక్టర్‌ను గురువారం కంపెనీ ఏరియా మేనేజర్ శంకర్, సత్యసాయి ఆటోమోటివ్స్ డీలర్ సతీష్‌లు కలిసి ఆవిష్కరించారు. ఏసీ క్యాబిన్ తో, 45 నుండి 50 డిగ్రీల వేడిలో కూడా చల్లగా వుండే అత్యాధునిక టెక్నాలజీ ట్రాక్టర్‌లో ఉన్నందున కొనుగోలు చేసినట్లు కొనకలమిట్ల మండలం కాట్ర గుం ట గ్రామానికి చెందిన రైతు శంకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జాన్ డియర్ కంపెనీ ఏరియా మేనేజర్ శంకర్ మాట్లాడుతూ అత్యంత అధు నాతన టెక్నాలజీతో 75 హెచ్‌పి ట్రాక్టర్ కంపెనీ తయారు చేసిందని తెలి పారు. ఈ ట్రాక్టర్‌కు జిపిఎస్ సిస్టం అమర్చబడి ఉందని ప్రపంచంలో ఎక్కడ నుంచి అయినా ట్రాక్టర్ ఎక్కడ పనులు చేస్తుందో చూసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, షో రూమ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.